SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 234 ఎడిటర్ : విక్రం కుమార్ శనివారం 03 మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు

- తేల్చిచెప్పిన అమెరికా

వాషింగ్టన్; దిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పౌరులను పాకిస్థాన్ మద్దతుగల ఉగ్రవాదులు దారుణంగా హతమార్చిన ఘటన నేపథ్యంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయంగా భారత్‌కు మద్దతు పెరుగుతోంది. తాము భారత్ పక్షాన నిలుస్తామని అమెరికా స్పష్టం చేయగా, జపాన్ అదే మాట చెప్పింది. సంబంధిత పక్షాలు సంయమనం పాటించాలని బ్రిటన్ పేర్కొంది. ఉగ్రవాదానికి తరువాయి 2లో





## అమరావతి ఓ అధునాతన శక్తి

- దేశానికే మార్గదర్శకంగా రూపొందుతుంది
- ఆంధ్రప్రదేశ్ ప్రగతికి భుజం కాస్తాం
- రాష్ట్రం ఇప్పుడు సరైన మార్గంలో ప్రయాణిస్తోంది.. వేగం మరింత పెంచాలి
- పెద్దపెద్ద ప్రాజెక్టులు చేపట్టి.. వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబుకే సాధ్యం
- రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభ సభలో ప్రధాని మోదీ
- అమరావతిలో 74 కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



- మూడేళ్లలో అమరావతి నిర్మిస్తాం
- 5 కోట్ల మందీ 'నా రాజధాని' అని గర్వంగా చెప్పుకొనేలా ఉంటుంది: సీఎం చంద్రబాబు
- అమరావతి దేశానికే తలమానికం అవుతుంది: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

2లో

## 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు

- 3 విడతలుగా 'దోస్త్'
- షెడ్యూల్ విడుదల.. నేటి నుంచి రిజిస్ట్రేషన్
- జూన్ 30న తరగతులు ప్రారంభం

**మే 02, సమయం న్యూస్, హైదరాబాద్ :** డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. విద్యార్థులు శనివారం నుంచి రూ.200 చెల్లించి తొలి విడత ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మూడు విడతల ప్రవేశాలు ముగిసిన అనంతరం జూన్ 30న మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో

తరువాయి 2లో




## పేదల ఇంట రేషన్ పండగ!

- మే నెలలోనే కొత్తగా 11.05 లక్షల మంది లబ్ధిదారులు
- తాజాగా 31,084 కుటుంబాలకు కార్డులు
- పాత కార్డుల్లో అదనంగా 10,12,199 మంది పేర్ల నమోదు
- 2.93 కోట్లకు చేరిన మొత్తం లబ్ధిదారుల సంఖ్య

**మే 02, సమయం న్యూస్, హైదరాబాద్:** రాష్ట్రంలో మొత్తం రేషన్ లబ్ధిదారుల సంఖ్య 2.93 కోట్లకు చేరింది. ఒక్క మే నెలలోనే 11.05 లక్షల మంది కొత్తగా లబ్ధిదారులయ్యారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తయిన పరిశీలన మేరకు 31,084 కుటుంబాలు రేషన్‌కార్డులకు అర్హులుగా తేల్చి డైనమిక్ కీ రిజిస్టర్ (డీకేఆర్)లో నమోదు చేశారు. ఈ కార్డుల్లోని లబ్ధిదారుల సంఖ్య(యూనిట్లు) 93,584. అదేవిధంగా పాత కార్డుల్లో చేర్చేందుకు 10,12,199 మంది కుటుంబ

తరువాయి 2లో





## ఎక్స్‌ప్రెస్ వేపై దిగిన యుద్ధవిమానాలు

- యూపీలో వాయుసేన విన్యాసాలు!

మే 2, సమయం న్యూస్, షాజహాన్‌పుర్: పహల్గాం ఉగ్రదాడితో పాకిస్థాన్‌పై భారత్ మెరుపుదాడి చేస్తుందన్న అంచనాల మధ్య మన వాయుసేన విన్యాసాలు చేపట్టింది. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్ రహదారిపై యుద్ధవిమానాల టేకాఫ్, ల్యాండింగ్ ఆపరేషన్లు నిర్వహించింది. హైవేలో భాగమైన 3.5 కి.మీ పొడవైన ఎయిర్‌స్ట్రిప్‌లో రఫేల్, సుఖోయ్ 30 ఎంకేఐ, మిరాజ్ 2000, మిగ్ 29, జాగ్వార్ వంటి

తరువాయి 2లో

## ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చ.అడుగులకు మించొద్దు

- కలెక్టర్లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశాలు

**మే 02, సమయం న్యూస్, హైదరాబాద్:** ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, నీట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శుక్రవారం ఆయన సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ పథకంలో ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు.. ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి

తరువాయి 2లో



## అందాల వేడుకలు.. ముస్తాబవుతున్న వేదికలు

- తుది దశకు మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లు
- హైదరాబాద్‌కు చేరుకున్న మిస్‌వరల్డ్ ఛైర్‌పర్సన్
- 17న రామోజీ ఫిల్మ్‌సిటీకి సుందరీమణులు
- సాగర్, రామప్ప, యాదాద్రి, పోచంపల్లి, పిల్లలమర్రి సైతం సందర్శించేలా ప్రణాళిక




## తెలంగాణ మోడల్‌ను కేంద్రం అనుసరిస్తోంది



- మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్
- గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ బీసీ నేతలు

మే 2, సమయం న్యూస్, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణననూ జరపాలని నిర్ణయం తీసుకోవడం.. రాహుల్‌గాంధీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ

తరువాయి 2లో

# అమరావతి ఓ అధునాతన శక్తి

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. రాష్ట్ర ప్రగతికి భుజం కాస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందని ఉద్ఘాటించారు. ''ఇంద్రలోక రాజధాని పేరు అమరావతి.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఇది శుభసూచిక. స్వర్ణాంధ్ర విజన్‌కు అమరావతి శక్తినిస్తే.. వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర బలమవుతుంది'' అని ప్రధాని పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులతోపాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ఆయన వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు తెలుగులోనే మాట్లాడారు. 'అమరావతి దేశానికే మార్గదర్శకంగా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని యువత కలలు నిజం చేసే నగరంగా నిలవబోతోంది. ఐటీ, కృత్రిమ మేధ, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఇండస్ట్రీ, విద్య, ఆరోగ్య రంగాల్లో దేశానికే మార్గదర్శకంగా (లీడింగ్ సిటీ)గా అమరావతి రూపొందుతుంది. ఈ రంగాల్లో మౌలిక వసతుల కల్పనను రికార్డుస్థాయిలో పూర్తి చేసేందుకు అవసరమైన మద్దతును రాష్ట్రానికి కేంద్రం అందిస్తుంది' అని చెప్పారు. 'కలలు కనడమే కాకుండా, వాటిని నిజం చేసుకోవడంలో ఆంధ్ర ప్రజలు ముందుంటారు' అని ప్రశంసించారు.




*** కాంక్రీట్ నిర్మాణాలు కాదు.. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు**

''రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నాం. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు కాదు, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలు.. వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదిగా మారబోతున్నాయి' అని మోదీ పేర్కొన్నారు. 'అమరావతి అంటే ఒక సంప్రదాయం, పురోగతితో కలిసి నడిచే భూమి.. బౌద్ధ వారసత్వపు శాంతితోపాటు.. వికసిత భారత్‌ను నిర్మించుకోగల శక్తి అమరావతికి ఉంది. కొత్త అమరావతి, కొత్త ఆంధ్రప్రదేశ్‌కు నాంది' అని చెప్పారు.

*** కూటమి ప్రభుత్వంలో గ్రహాల అనుకూలత**

''2015 సంవత్సరంలో ప్రజా రాజధానికి శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. గత కొన్నేళ్లుగా కేంద్రం అమరావతికి అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది. మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రహాలు అనుకూలించాయి. అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం, రాజ్‌భవన్ సహా వివిధ భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నాం' అని మోదీ వివరించారు.

*** చంద్రబాబు నుంచి ఎన్నో తెలుసుకున్నా**

''టెక్నాలజీ నాతో ప్రారంభమైనట్లు సీఎం చంద్రబాబు ప్రశంసిస్తున్నారు.. కానీ మీకో రహస్యం చెబుతాను. గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొత్తలో.. చంద్రబాబు హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేస్తున్నారో గమనించాను. దగ్గరగా ఎన్నో తెలుసుకున్నాను. అధికారుల్ని పంపి పరిశీలింపజేశాను. ఆ రోజు తెలుసుకున్న వాటినే ఇప్పుడు అమలు చేసే అవకాశం లభించింది. అమలు చేస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు.

*** బాబు, పవన్.. ఇది మనమే చెయ్యాలి**

''వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధించాలని ఎన్టీఆర్ కలగన్నారు. ఆయన కలను నిజం చేయాలి. అమరావతిని ఆంధ్రప్రదేశ్‌కు, వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దాలి. ఎన్టీఆర్ కలను నిజం చేస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ''చంద్రబాబు, పవన్ కల్యాణ్.. ఇది మనం చెయ్యాలి. ఇది మనమే చెయ్యాలి' అని తెలుగులో వ్యాఖ్యానించారు.

*** యోగా దినోత్సవానికి విశాఖ వస్తా**

''ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న చంద్రబాబు ఆహ్వానం మేరకు విశాఖపట్నం వస్తున్నా. ప్రపంచ యోగా దినోత్సవం ప్రకటించి అప్పటికి పదేళ్లవుతుంది. ఆ రోజు ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా మనం చేయాలి. ఈ 50 రోజులు ప్రతి గ్రామం, వీధి, ఇళ్లలోనూ యోగాకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలు చేయాలి. ప్రపంచ రికార్డు సాధించాలి. చంద్రబాబు నేతృత్వంలో ఇది కచ్చితంగా సాధిస్తామనే నమ్మకం ఉంది. జూన్ 21న అందరం కలిసి యోగా చేద్దాం. ఆ రోజు మొత్తం ప్రపంచ దృష్టి యోగా పైన, ఆంధ్రప్రదేశ్ పైన పడేలా చేద్దాం' అని మోదీ సూచించారు.

## 908 కళాశాలలు.. 3.93 లక్షల సీట్లు




(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యామండలి ఉపాధ్యక్షుడు ఎస్కే మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ తదితరులు దోస్త్ షెడ్యూల్ విడుదల చేశారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానం ఈసారీ ఉంటుందని చెప్పారు. దోస్త్ పరిధిలో 908 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలలున్నాయని.. వాటిల్లో 3.93 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యామండలి ఛైర్మన్ దోస్త్ కన్వీనర్‌గా వ్యవహరించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ మేరకే తాను నడుచుకుంటున్నానని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. దోస్త్ పరిధిలో, గురుకులాలు, నాన్ దోస్త్ పరిధిలో కలుపుకొంటే మొత్తం రాష్ట్రంలో 4.58 లక్షల డిగ్రీ సీట్లున్నాయని చెప్పారు. దోస్త్ పరిధిలోకి రాకుండా సొంతంగా ప్రవేశాలు జరుపుకొంటున్న ప్రైవేటు కళాశాలలు 70 ఉన్నాయని ఛైర్మన్ చెప్పారు. వాటిని కూడా దోస్త్ పరిధిలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జేడీ ఆచార్య రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ఆచార్య బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం ఈ కార్యక్రమానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. ఉపాధ్యక్షుడు 1గా ఉన్న తనను సమావేశాలు, కార్యక్రమాలకు ఆహ్వానించడం లేదన్న అసంతృప్తితో ఆయన దూరంగా ఉన్నట్లు సమాచారం.

**అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తాం**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో స్థలం ఉన్న చోట అమ్మాయిలకు హాస్టళ్లు నిర్మిస్తామని కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. దోస్త్ షెడ్యూల్ విడుదల అనంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డితో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. గతేడాది 14 కళాశాలలు తమకు అదనపు సీట్లు కావాలని అడిగాయని, ప్రభుత్వం నిరాకరించడంతో హైకోర్టును ఆశ్రయించాయని చెప్పారు. అయితే శుక్రవారం ఆ కళాశాలల పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందన్నారు.

## తెలంగాణ మోడల్‌ను కేంద్రం అనుసరిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

విజయమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ మోడల్‌ను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. ఇప్పటికే తెలంగాణ సర్కారు చేసిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసిన చట్టం అమలుకు పచ్చజెండా ఊపి బీసీల పట్ల కేంద్రం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కాంగ్రెస్ బీసీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినందుకు గవర్నర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మహేశ్‌కుమార్‌గౌడ్, పొన్నంతోపాటు నాయకులు వీహెచ్, కె.కేశవరావు, అంజన్‌కుమార్‌యాదవ్, మధుయాస్కీగౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు విజయశాంతి, బస్వరాజు సారయ్య, ఆమేర్ అలీఖాన్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, రాజ్‌ఠాకూర్, దానం నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, వీర్లపల్లి శంకర్ తదితరులు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## అందాల వేడుకలు.. ముస్తాబవుతున్న వేదికలు



హైదరాబాద్: ప్రపంచ సుందరి పోటీలకు భాగ్యనగరం సంసిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక పోటీలను నిర్వహించే అవకాశాన్ని చేజిక్కించుకున్న హైదరాబాద్‌లో సుమారు మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందాలభామలు సందడి చేయనున్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆయా వేదికల్లో చేపట్టిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల 8లోపు పోటీల్లో పాల్గొంటున్న వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నెల 10న గచ్చిబౌలి స్టేడియంలో పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న ఫైనల్ జరగనుంది. 120 దేశాల సుందరీమణులు రెండు బృందాలుగా వేర్వేరు కార్యక్రమాల్లో భాగస్వాములు కానున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ, ఛైర్‌పర్సన్ జూలియో ఈవెలిన్ మోర్లీ శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు ఆమెకు సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. పోటీలకు జరుగుతున్న ఏర్పాట్లను ఆమె పరిశీలించనున్నారు.

**సాయంత్రం వేళల్లోనే అధిక కార్యక్రమాలు..**

వేసవి తీవ్రత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల నిర్వహణ సమయాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటల తర్వాతే అత్యధిక కార్యక్రమాలు ఉన్నాయి. ఇండోర్ కార్యక్రమాలు మాత్రం మూడు రోజులపాటు ఉదయం జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ, మిస్ వరల్డ్ లిమిటెడ్ సంయుక్తంగా వీటిని నిర్వహిస్తున్నాయి. 120 దేశాల సుందరీమణులు ఈ నెల 17న సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శిస్తారు. నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం ప్రాజెక్టు, రామప్ప దేవాలయం, వరంగల్ వేయి స్తంభాలగుడి, ఓరుగల్లు కోట, యాదాద్రి ఆలయం, పోచంపల్లి, పిల్లలమర్రిని సందర్శించనున్నారు. మిగిలిన కార్యక్రమాలకు హైదరాబాద్‌లోని చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్, గచ్చిబౌలి స్టేడియం, హైటెక్స్, శిల్పారామం, శిల్పకళావేదిక ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

**ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్**

మే 10: తెలంగాణ జానపద, గిరిజన నృత్యాలతో అట్టహాసంగా పోటీలు ప్రారంభం
12: నాగార్జునసాగర్... బుద్ధవనం ప్రాజెక్టు సందర్శన
13: చార్మినార్ లాడ్‌బజార్‌లో హెరిటేజ్ వాక్. అదే రోజు చౌమొహల్లా ప్యాలెస్‌లో మ్యూజికల్ కాన్సర్ట్, వెల్‌కం డిన్నర్
14: ఒక బృందం వరంగల్ వేయిస్తంభాలగుడి, వరంగల్ కోట సందర్శన. మరో బృందం రామప్ప ఆలయ సందర్శన.
15: ఒక బృందం యాదాద్రి ఆలయ సందర్శన. రెండో బృందం పోచంపల్లి సందర్శన
16: ఒక బృందం మెడికల్ టూరిజంలో భాగంగా ఏఐజీ ఆసుపత్రి సందర్శన. మరో బృందం మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి, ఎకోటూరిజం పార్కు సందర్శన
17: ఉదయం ప్రపంచసుందరి పోటీదారులకు స్పోర్ట్స్ ఫైనల్, సుందరీమణుల రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శన
18: తెలంగాణ సచివాలయం సందర్శన, తెలంగాణ ప్రగతిపథంపై కార్యక్రమం/ యు తెలంగాణ పోలీసు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సందర్శన తెలంగాణలో పర్యాటకుల భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యం, కార్యక్రమాల వివరణ
20, 21: టీహబ్ సందర్శన, ఖండాలవారీగా ఎంపిక ప్రక్రియ
21: ఒక బృందం ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ను తిలకిస్తుంది. మరో బృందం శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ వర్క్‌షాపులో పాల్గొంటుంది.
22: మిస్‌వరల్డ్ టాలెంట్ ఫైనల్
23: మిస్‌వరల్డ్ హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్
26: హైటెక్స్ వేదికగా బ్యూటీ విత్ పర్పస్, గాలా డిన్నర్
31: హైటెక్స్ వేదికగా మిస్‌వరల్డ్ ఫైనల్ పోటీ
జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, మిస్ వరల్డ్ విజేత రాజ్‌భవన్‌లో గవర్నర్, సీఎంని కలుస్తారు. రాజ్‌భవన్‌లో హై టీ.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా తాము భారత్ పక్షాన నిలబడతామని అగ్రరాజ్యం పేర్కొంది. ప్రధాని నరేంద్రమోదీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి టామీ బ్రూస్ వెల్లడించారు. ఆమె రోజువారీ విలేకరుల భేటీలో గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు.

**భారత్ ప్రతిస్పందన సరైందే: వాన్స్**

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఉగ్రవాదం విషయంలో భారత్ పక్షానే స్పందించారు. ''పర్యాటకులపై ఉగ్రదాడి ఘటన దిగ్భ్రాంతికరం. దీనికి భారత్ ప్రతిస్పందించడం సరైనదే. అయితే, అది విస్తృత ప్రాంతీయ సంఘర్షణలకు దారితీయని విధంగా ఉంటుందని మేం విశ్వసిస్తున్నాం. పాకిస్థాన్ కూడా ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆశిస్తున్నాం'' అని జేడీ వాన్స్ ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ చేసే పోరాటంలో అమెరికా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన భరోసానిచ్చారు.

**సంయమనంతో వ్యవహరించాలి: బ్రిటన్**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులను చల్లబరచాల్సిన అవసరం ఉందని బ్రిటన్ పేర్కొంది. ఉగ్రవాదుల పాశవిక దాడిపై చర్చించిన హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో సభ్యులు పార్టీలకతీతంగా ఖండించారు. ఈ క్రమంలో బ్రిటన్ విదేశీ వ్యవహారాలమంత్రి డేవిడ్ లామి భారత్, పాక్ విదేశీ వ్యవహారాల మంత్రులతో మాట్లాడారు. బ్రిటన్ విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫీస్ (ఎఫ్‌సీడీవో) మంత్రి లార్డ్ రే కొలిన్స్ ప్రభుత్వం తరపున మాట్లాడుతూ.. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో అన్ని భాగస్వామ్య పక్షాలు సంయమనంతో వ్యవహరించడాన్ని తాము ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

**వెన్నుదన్నుగా నిలబడతాం: జపాన్**

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని జపాన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటెటివ్స్ స్పీకర్ నుకగ ఫుకుషిరో ప్రకటించారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. భారత పర్యటను వచ్చిన ఆయన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు తమ సంఘీభావం తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి వైశాల్యం 600 చ.అడుగులకు మించొద్దు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని స్పష్టంచేశారు. ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంత పేదలకు కనీసం 500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఎంపికైనవారు అనర్హులని తేలితే ఇంటి నిర్మాణం మధ్యలో ఉన్నా రద్దు చేస్తామని స్పష్టంచేశారు. భూభారతి కార్యక్రమానికి సంబంధించి గత నెలలో 4 మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈ నెల 5 నుంచి 20 వరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. గత నెలలో నిర్వహించిన 4 మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31లోగా పరిష్కరించాలన్నారు. పెండింగులో పెడితే.. దరఖాస్తుదారుకు లిఖిత పూర్వకంగా కారణాలు తెలిపి తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎసైన్డ్ భూములకు పట్టా లేనివారు, పట్టా ఉన్నా ఆ భూమిని సాగుచేయని వారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్‌కు 190 పరీక్ష కేంద్రాలు**

ఈ నెల 4న జరగనున్న నీట్ పరీక్షకు రాష్ట్రం నుంచి 72,572 మంది విద్యార్థులు హాజరవుతున్నారని... ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని మంత్రి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.

## పేదల ఇంట రేషన్ పండగ!

(మొదటిపేజీ తరువాయి)




సభ్యులను అర్హులుగా తేల్చి డీకేఆర్‌లో నమోదుచేశారు. ఇలా మొత్తం 11.05 లక్షల మంది మే నెల నుంచి కొత్తగా రేషన్ పొందేందుకు అర్హులయ్యారు. వీరందరికీ మే నుంచే రేషన్ కార్డుపై ఉచితంగా సన్నబియ్యం అందనున్నాయి. దీంతో ఇప్పటివరకు ఉన్నవారితోపాటు కొత్తవారికీ కలిపి అవసరమైన రేషన్ అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు రేషన్ బియ్యం కోటా అదనంగా 4,431 టన్నులు పెంచి సరఫరా చేస్తున్నారు.

**1.86 లక్షల టన్నుల కోటా**

రేషన్ లబ్ధిదారులకు బియ్యం కోటా 2025 జనవరిలో 1.79 లక్షల టన్నులు ఉండగా, మే నెల వచ్చేసరికే 1.86 లక్షల టన్నులకు పెరిగింది. దరఖాస్తుల్ని పరిశీలించి విడతలవారీగా కార్డులు జారీ చేస్తున్నారు. ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల్ని చేరుస్తున్నారు. పెళ్లికి ముందు వేర్వేరు కుటుంబ కార్డుల్లో ఉన్న భార్యాభర్తలకు కొత్తగా ఒకే కార్డు జారీ చేస్తున్నారు. మీసేవ కేంద్రాల ద్వారా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల్లో పరిశీలించాల్సినవి ఇంకా మూడు లక్షలు ఉన్నట్లు సమాచారం.

## ఎక్స్‌ప్రెస్ వేపై దిగిన యుద్ధవిమానాలు

(మొదటిపేజీ తరువాయి)

ఫైటర్లు, సి130జె, ఏఎన్32 వంటి సైనిక రవాణా విమానాలు, ఎంఐ17వి5 హెలికాప్టర్ల సన్నద్ధతను పరీక్షించింది. కేవలం మీటరు ఎత్తులో ఫైటర్‌జెట్లు ప్రదర్శించిన విన్యాసం ఆకట్టుకుంది. యుద్ధసమయాల్లో విమానాశ్రయాల్లోని రన్‌వేలకు ప్రత్యామ్నాయంగా ఎక్స్‌ప్రెస్ హైవేలను ఉపయోగించుకోవడానికి సన్నాహకంగా ఈ అభ్యాసాల్ని చేపట్టారు. రాత్రి వేళల్లోనూ యుద్ధవిమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అయ్యేలా దేశంలోనే తొలిసారి ఈ ఎయిర్‌స్ట్రిప్ సిద్ధం చేశారు. తాజా విన్యాసాల నేపథ్యంలో యూపీ ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకుంది. ఎయిర్‌స్ట్రిప్ వద్ద దాదాపు 250 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. చుట్టూ 40 కిలోమీటర్ల విస్తీర్ణంలో భద్రత కల్పించింది. రహదారిపైకి జంతువులేవీ రాకుండా చర్యలు తీసుకుంది. యూపీలో యుద్ధ విమానాలు దిగేలా నిర్మించిన నాలుగో ఎక్స్‌ప్రెస్‌వే ఇది. ఆగ్రాలఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వే, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వేపై యుద్ధవిమానాల ల్యాండింగ్ సౌకర్యాలున్నాయి.



## దళారులను నమ్మి రైతులెవరు మోసపోవద్దు

* **డిఆర్డిఓ జయదేవ్ ఆర్య**

తొగుట మే 2 (సమయం న్యూస్) : మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఆర్డిఓ జయదేవ్ ఆర్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కొనుగోలు కేంద్రంలో ఇప్పటివరకు రైతుల నుండి దాదాపుగా 2వేల ఆరువందల క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దాదాపుగా 1300 క్వింటాళ్ల ధాన్యానికి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించి రైతులు ఎవరు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్ ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.



## వడగళ్ల వర్షా నికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

: **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల, మే 2, సమయం న్యూస్ : ఇటీవల కురిసిన అకాల వడగళ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన గుమ్మడిదల లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అకాల వర్షం రైతులకు పెద్ద ఎదురు దెబ్బ అని, ఇటీవల జిన్నారం, గుమ్మడిదల మండలలలో ని పలు ప్రాంతాల్లో కురిసిన వడగళ్ల వర్షంతో రైతుల తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఎంతో శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వర్షంతో ధాన్యం పూర్తిగా నేలపాలయ్యిందని, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో వెళ్లారని, నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల నష్టాలను సర్వే చేయించి తక్షణ నష్టపరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేనని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుమార్ గౌడ్, నాయకులు ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, ఆంజనేయులు యాదవ్, ప్రభాకర్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణ యాదవ్, బాబు, వినోద్, పాల్గొన్నారు.




## ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలి

* **ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే2 (సమయం న్యూస్): ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఏర్పాటుకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్ సూచించారు. కొత్తగూడెం మండల సకల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం శుక్రవారం మండల రిసోర్స్ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభు దయాల్ మాట్లాడుతూ మండలంలో ఈసారి పదవ తరగతి పరీక్షలకు 783 మంది విద్యార్థులు హాజరుకాగా 693 మంది ఉత్తీర్ణత సాధించడంలో 89 శాతం ఉత్తమ ఫలితాలు నమోదు కాపడ్డాయని ఇందుకు కాను హెచ్ఎం ఉపాధ్యాయ బృందంనకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకారం ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఈనెల 10లోపు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వర్షపునీరు వృధా కాకుండా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కనుక విధిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో గల సకల ప్రభుత్వ పాఠశాలలకు గత నెల 10వ తేదీన ఏకరూప దుస్తుల క్లాత్ వచ్చిన వెంటనే స్వయం సహాయక బృందాలకు ఇవ్వడం జరిగిందని అట్టి కుట్టు పనిలో పరిస్థితులను గమనించారన్నారు. 5వ తేదీ నుండి ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ లు నిర్వహించనున్న మేర అందరూ విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. పాఠశాలలో నమోదు పెంచేలా తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. వృక్ష సంపద పెంపునకు జిల్లా కలెక్టర్ సూచించిన అంశాలను పాటించాలన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో హెచ్ఎంలు సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

* **పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది**
* **జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 1176 మంది అభ్యర్థులు**
* **జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
* **పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులతో సమావేశం సూచనలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 2(సమయం న్యూస్): ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలయిన కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల, పాల్వంచలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్), యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (కే ఎస్ ఎం) వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలను చేయడం జరిగింది. అభ్యర్థులంతా అడ్మిట్ కార్డు నందు సూచించబడిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడుతుందని చెప్పారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ ఆభరణాలను గానీ షూస్ సాక్స్ బెల్ట్ లు ఉదా చెవి దిద్దులు క్లిప్పులు రింగులు మెట్టెలు చైన్లు ఇతర ఆభరణాలు తాళ్ళు తాయెత్తులు బ్యాగులు లాంటివి అనుమతించబడవని వివరించారు. ఇలాంటివి ఏమీ లేకుండా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని చెప్పారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు గుర్తింపు కార్డు రెండు పాస్పోర్ట్ ఫోటోలు ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని చెప్పారు. పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని చెప్పారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు కంప్యూటర్ సెంటర్లు మూసి వేయబడతాయని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేయబడుతుందన్నారు. పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులకు మంచినీటి సౌకర్యం అత్యవసర వైద్య సేవలకు గాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు రైల్వే స్టేషన్ ప్రధాన కూడళ్లలో బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై క్యూఆర్ కోడ్ ను అంటించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు పెన్సిల్స్ తీసుకురాకూడదన్నారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్య అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

: **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

* **జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ కార్యాచరణ అమలు**
* **రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




పెద్దపల్లి మే 02(సమయం న్యూస్): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డి.సి.పి కరుణాకర్ తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్.టి.ఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రీప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారి పై అవసరమైన చోట హై మాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారి పై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియా లో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్ ,కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసిలో అవినీతి చైన్ మెన్ లపై చర్యలు తీసుకోండి

- **మేయర్ కు ఫిర్యాదు చేసిన దళిత చైతన్య సంఘం.**



హైదరాబాద్:పదుల సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ అక్రమంగా కోట్లు గడిస్తున్న జిహెచ్ఎంసి చైన్ మెన్ (మున్షి) లపై వెంటనే చర్యలు చేపట్టాలని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి ను కోరారు.ఈ మేరకు ఆయన శుక్రవారం మేయర్ ను కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలోని బేగంపేట్, సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లో గత 15,20 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అనేకమార్లు బేగంపేట, సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై లికిత ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సికింద్రాబాద్లో అక్కడక్కడ అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు బేగంపేట సర్కిల్లో మాత్రం ఫిర్యాదు చేసిన భవనాలపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని... బేగంపేట సర్కిల్ కు ఏసిపిగా ఉన్న సుష్మిత అక్రమ భవనాలకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మేయర్ గద్వాల విజయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు.ఏ ఒక్క భవనంపై కూడా చర్యలు తీసుకోలేదంటే ఏ స్థాయిలో అవినీతి పెరిగిందో అర్థం చేసుకోవచ్చు ఆమెకు అని వివరించారు.ఈ అవినీతికి కారణం గత 15,20 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహించడడమేనని...ఎట్టి పరిస్థితిలో చైన్ మెన్ లను ఉపేక్షించకుండా వెంటనే స్థాన చలనం చేయాలని మేయర్ ను ముప్పిడి నవీన్ కుమార్ కోరారు. వెంటనే స్పందించిన మేయర్ జిహెచ్ఎంసి పరిధిలో అందరు చైన్ మెన్ (మున్షి )లను అతి త్వరలో బదిలీ చేయబోతున్నామని చెప్పినట్లు ముప్పిడి ఈ సందర్భంగా వెల్లడించారు.చైన్ మెన్ ల అవినీతి, అక్రమ ఆస్తులపై అతి త్వరలో అవినీతి నిరోధక శాఖకు కూడా ఆధారలతో సహా ఫిర్యాదు చేయనున్నట్లు ముప్పడి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



సీతంపేట మండలం: మర్రిపాడు గ్రామపంచాయతీ లో పుతికవలస ద్వారభంధం నుండి మూలగూడ వరకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ (PM JANMAN) 85 లక్షల నిధులతో 0.78 కిమీ దూరం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గున గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ. ఈ కార్యక్రమంలో DE రాధారాణి గారు, MPDO కృష్ణారావు గారు, AMC ఛైర్మన్ బిడ్డిక సంధ్యారాణి గారు, ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్,సర్పంచ్ నీలయ్య గారు,రంగనాథం గారు, సీతంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు సవరతోట మోఖలింగం గారు, ఇమరక ప్రసాద్ గారు,సోడంగి గారు,చంద్రశేఖర్,మల్లయ్య గారు,ప్రకాశం గారు, సోను, మరియు సీతంపేట మండల కూటమి వివిధ హోదాలో నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు పోలీసు అధికారులు పాల్గున్నారు.



## మహిళలకు.. రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 02 సమయం న్యూస్: ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీటీం కర్తవ్యమని షీటీం సభ్యులు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సైన్స్ కేంద్రంలో విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అదేవిధంగా అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కేంద్రం ఇంచార్జ్, షీ టీం సభ్యులు శ్రావణ్, జ్యోతి, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో సమ్మర్ కోచింగ్ క్యాంప్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే2(సమయం న్యూస్): సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగంగా ఈ ఏడాది కూడా సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 202526 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు బాలురు బాలికలకు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తేదీ నుండి 25 రోజులు పాటు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన సింగరేణి ఉద్యోగస్తుల పిల్లలు బాలురు బాలికలు శనివారం



మధ్యాహ్నం 1గంటల లోపు కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ (9959508782) వద్ద పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పేర్కొన్నారు.




## జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ గా బాధ్యతలు చేపట్టిన జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 2 (సమయం న్యూస్): ఈఎస్ఐసీ సంస్థకు అడిషనల్ కమిషనర్ గా డెప్యుటేషన్ వెళ్ళి తిరిగి సింగరేణి సంస్థలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సింగరేణి సంస్థ పదోన్నతిపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ గా నియామకమైన జి.వి. కిరణ్ కుమార్ శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది సిఎంఓఏఐ ప్రతినిధులు గుర్తింపు ప్రాతినిధ్య సంఘం యూనియన్ నాయకులు జి.వి.కిరణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఈఈ సెల్ ఇన్ చార్జ్ గా బాధ్యతలు చేపట్టిన ఏజేఎం మురళీధర్ రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే2(సమయం న్యూస్): ఈఎస్ఐసిత సంస్థకు అడిషనల్ కమిషనర్ గా డెప్యుటేషన్ వెళ్ళి తిరిగి సింగరేణి సంస్థలో బాధ్యతలు చేపట్టిన అనంతరం సింగరేణి సంస్థ పదోన్నతి పై ఈఈ సెల్ ఇంచార్జ్ గా నియామకమైన ఏజేఎం మురళీధర్ రావు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఛాంబర్ నందు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు



ఇబ్బంది సిఎంఓఏఐ ప్రతినిధులు అధికారులు ఏజేఎం మురళీధర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజంలో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండాలి

* న్యాయ ధ్వజవాహకులుగా నిలబడండి
* జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబష్షీర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 2(సమయం న్యూస్): సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా పరస్పరం సోదరులని సమాజంలో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి జీవించేలా చూడాలని జమాతే ఇస్లామి హింద్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబష్షీర్ అన్నారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ మదుర బస్తీలోని జమాతే ఇస్లామి హింద్ కార్యక్రమంలో



జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వమానవ సౌభ్రాతృత్వం సమానత్వం కోసం కులమతాలకు అతీతంగా, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమన్యాయం అందేలా కార్యకర్తలు న్యాయ ధ్వజ వాహకులుగా నిలవాలని కోరారు. సమాజం ఒక శరీరం లాంటిది ఇందులో ఏ ఒక్కరికీ కష్టం నష్టం కలిగినా సమాజం అంతరి నష్టం కష్టం కలుగుతుందని అన్నారు. సమాజంలో న్యాయం ధర్మం సమాన హక్కుల కోసం నిరంతరం పోరాడాలి అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోహేబ్ మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ ఒక స్వచ్ఛంద ధార్మక సేవాసంస్థ అని జమాతే ఇస్లామి హింద్ గత 75 సంవత్సరాల నుండి కుల మత వర్గ వర్ణ వివక్షన లేకుండా సమాజం సేవ చేస్తూ సమాజంలో అందరు కలిసి మెలిసి జీవిస్తూ శాంతి స్థాపనకు కృషి చేస్తుందని అన్నారు. కార్యకర్తలు అనుక్షణం సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నయీముద్దీన్, జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దానీ, షరీఫ్, పట్టణ అధ్యక్షుడు జహంగీర్, అబ్దుల్ బాసిత్, షబ్బీర్ హుస్సేన్, ముజాహిద్, జిల్లా అధ్యక్షురాలు పర్వీన్ సుల్తానా, షేహనాజ్, ఏజాజ్, నస్రా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది

: బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్

నర్సాపూర్ మే 2 (సమయం న్యూస్) : బిజెపి ప్రభుత్వంలో నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ లో కులగణన జనగణన ను ఆమోదం చేసినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రోజు దేశంలో కుల గణన చేపట్టాలని



చిత్తశుద్ధి లేదు దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు అన్యాయం చేయడం బీసీల హక్కులను కాల రాయడం బీసీల అణిచివేయడం బీసీల రిజర్వేషన్ లు చేయకపోవడం కాంగ్రెస్ చరిత్రలో నిలిచింది అని రేవంత్ రెడ్డి సర్కార్ లో కెబినెట్ లో బీసీలకు తక్కువగా ఇచ్చారని అదే నరేంద్ర మోడీ కేబినెట్లో బీసీలకు ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ నారాయణ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి సంఘసాని రాజు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ ,సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్ దిగంబర్ ముదిరాజ్ నర్సాపూర్ మండల్ బీజేవైఎం అధ్యక్షులు రాజేష్ నర్సాపూర్ మండల్ ఉపాధ్యక్షులు బాలరాజు బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ నాగరాజు గారు, బిజెపి నాయకులు మహేందర్ పోతురాజు అనిల్ మల్లేష్ జలంధర్ సురేష్ బబ్బురి కృష్ణ దుర్గాప్రసాద్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## పెద్దమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

* కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషం..
* ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం..
* దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

రాయపోల్.మే 2: పెద్దమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండే వారిని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లే కంటనీరు పెడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్ళినా మళ్ళీ కెసిఆర్ పాలన ప్రజలు కోరుకుంటున్నారు వారు గుర్తు చేశారు. అనంతరం దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు బండారు దేవేందర్. మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సరు గారి యాదవ రెడ్డి. జిల్లా యూత్ నాయకులు సయ్యద్ కలిలోద్దీన్. గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్. మండల నాయకులు గడ్డం నాగరాజు.ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్. తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల తర్వాత రోడ్డు కలను నెరవేర్చిన ఎమ్మెల్యే జయక్రిష్ణ





సీతంపేట మండలం: తుంబకొండ గ్రామపంచాయతీ లో తుంబకొండ నుండి సందిగూడ వరకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ 1.44 లక్షల నిధులతో 1.4 కిమీ దూరం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గున గౌరవ పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ . ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, సీతంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు సవరతోట మోఖలింగం గారు, సీతంపేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మండంగి విశ్వనాధం గారు, ఇమరక ప్రసాద్ గారు,చంద్రశేఖర్,మల్లయ్య,ప్రకాశం, DE రాధారాణి గారు, MPDO కృష్ణారావు గారు, మరియు సీతంపేట మండల కూటమి వివిధ హోదాలో నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు పోలీసు అధికారులు పాల్గున్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

* **శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి**

శివంపేట మే 2 (సమయం న్యూస్) : శివంపేట మండల్ పోతుల బొగుడ గ్రామంలో గొల్ల కిష్టయ్య మరణించిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి గ్రామస్తుల చేతుల మీదుగా వారి కుటుంబానికి 5000/లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుల బొగుడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ప్రవీణ్, చాపల బిక్షపతి,కుమ్మరి నర్సింలు, రాజు గౌడ్,సిరి గౌడ్, సుధాకర్ గౌడ్,మంద శీను,మంద బిక్షపతి, రామా గౌడ్, పందుల సత్యనారాయణ, అల్లే సంజీవ ,మంద అశోక్, గొల్ల లక్ష్మణ్, మంద బాల్ రాజు , మంద సంజీవ,మంద నవీన్, మంద వేణు, మంద నవీన్ గ్రామ పెద్దలు యువకులు తదితులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కోలాన్ బాల్ రెడ్డి సన్మానం

జిన్నారం, మే 2,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ లో పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ చూపిన 10 మంది విద్యార్థులను జిన్నారం మాజీ జెడ్పిటిసి సభ్యులు కోలాన్ బాల్ రెడ్డి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించిన ఫలితాలతో బొల్లారం ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుందని, చదువుల్లో రాణిస్తున్న విద్యార్థులకు, ఆక్స్ఫర్డ్ స్కూల్ యాజమాన్యానికి అయినా అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించి ఉన్నత స్థానంలో ఉండాలని, మీ తల్లిదండ్రుల నమ్మకాలను వొమ్ము చేయకుండా మంచి ప్రగతి సాధించాలని విద్యార్థులకు తెలిపారు.ఈ ప్రాంత పేరును దేశ నలుమూలల వ్యాపించే దిశగా పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని, వారికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 02 సమయం న్యూస్: జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటికీ 332 దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 154 కేంద్రాలతో 33,740.120 ధాన్యాన్ని 3818 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 13.43 కోట్ల రూపాయల చెల్లింపులు చేయడం జరిగిందని వివరించారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం ఖాంటా వేసి, 155 లారీలతో 1600 3000 టన్నుల ధాన్యాన్ని కరీంనగర్ లోని 26 మిల్లులకు, మంచిర్యాల లోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పండించిన దాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజు 3 నుంచి 4 కోట్ల రూపాయలు



రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని గమనించాలన్నారు. రైతులు ఆటోమేటిక్ యంత్రంతో శుభ్రం చేసి, కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అకాల వర్షం కురిస్తే కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న టార్పోలిన్ వాడుకోవాలని, ధాన్యం కొలతలు పరీక్షించి, గ్రేడ్ ఏ ధాన్యం, కామన్ ధాన్యం అని నిర్ణయించుకోవాలని, ఆ విధంగా మంచి ఫలితాలు పొందడానికి అవకాశం ఉందన్నారు.

## అంబర్ పేట లో కావ్య కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

అంబర్ పేట,మే,2(సమయం న్యూస్): కేంద్ర మంత్రి జి .కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా అంబర్ పేట ,ప్రేమ్ నగర్ లో బిజెపి నాయకుడు ఏ.యశ్వంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం,విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మరియు సఫాయి కార్మికులకు టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టంలో రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలి

* **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 02 సమయం న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్, వైద్య, ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియాన జెడ్ చంగు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం




చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో, 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ మిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 4వ తేదీన నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రాష్ట్రంలోని 24 జిల్లాలలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 507 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా పైలట్ మండలముగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బృందాలను నియమించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, నిర్ణీత నమూనాలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 02 సమయం న్యూస్: మేడే స్ఫూర్తితో కార్మికులు, రైతులు, కూలీలు రానున్న రోజుల్లో కొత్త శకానికై పోరాటానికి నాంది పలకాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడెంకి చందు పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని కోటపల్లి మండలం రాంపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకురాలు మనుమడ్ల అనసూర్య అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చందు మాట్లాడుతూ, వేలమంది కార్మికులు అమరులైతే, ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని, వచ్చిన ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటలు, 14 గంటలకు మార్చే యోచనలో ఉందని ఆరోపించారు. దానిని తిప్పి కొట్టాలంటే కార్మికులందరూ ఐక్యంగా పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా



రైతులకు స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తామన్న ప్రభుత్వాలు, గద్దెనెక్కిన తర్వాత కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని విమర్శించారు. కార్మికులకు 44 చట్టాలు ఉన్న వాటిని నాలుగు కోడ్ లుగా చేసి, కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు కనీస కూలీ అందడం లేదన్నారు. ఇవన్నీ అమలు కావాలంటే మరో పోరాటానికి ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాతపల్లి నాగేష్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తు

: **బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు..**

కుత్బుల్లాపూర్ మే3 సమయం న్యూస్ : ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సీ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభతో విజయఢంకా మోగించిన "త్రివేణి స్కూల్ పాఠశాల విద్యార్థులు" బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలువగా, పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భరత్ రాథోడ్ (590), శ్రీహిత(583), విద్యా







చైత్ర(577), అమృత(576), శ్రీశాంత్ (575), వరుణ్ కుమార్(570) లను ఎమ్మెల్యే గారు అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు మాట్లాడుతూ.... ఉత్తమ ఫలితాలతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న త్రివేణి స్కూల్ విద్యార్థులకు నా ఆశీస్సులు. యాజమాన్యానికి నా అభినందనలు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఓ సుబ్బారావు, సి ఆర్ ఓ వెంకట్రావు ప్రిన్సిపల్ శివకీర్తన వైస్ ప్రిన్సిపాల్ నళిని క్యాంపస్ ఇంచార్జి క్రాంతి, చిన్నారావు, వనిత, మీనా తదితరులు పాల్గొన్నారు.

# పది ఇంటర్ ఉత్తీర్ణులైన వారి పై చదువుకు చర్యలు తీసుకోండి

* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదకు మే 02,(సమయం న్యూస్) : పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పై తరగతులకు జాయిన్ అయ్యేవిధంగా విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయన్నారు. పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా ఎంఈఓలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాలు ఈ విద్యా సంవత్సరం మెరుగుకు సలహాలు సూచనలు అందించారు.పదో తరగతి పాసైన విద్యార్థినీ విద్యార్థులను తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లో జాయిన్ చేయాలని, అదేవిధంగా ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులను డిగ్రీ చదివే ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ గ్రూప్ లపై ఉన్నత చదువులు ప్రోత్సహించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ టీచర్స్ పదో తరగతి, పాసైన విద్యార్థుల ఇంటికి వెళ్లి



తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించి ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యేవిధంగా చూడాలన్నారు ఏ ఒక్క విద్యార్థి డ్రాప్ అవుట్ కాకుండా ఉన్నత చదువులు చదివి భావిభారత పౌరులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పనిచేయాలని ఎంఈఓ లకు ప్రిన్సిపల్ కు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ అధికారి మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, గణాంక అధికారి నవీన్, సంబంధిత ఎంఈఓలు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

*** స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న**

నిజామాబాద్ మే 02( సమయం న్యూస్) : 2024 25 విద్యా సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఇంటర్ వార్షిక పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రణాళికను రూపొందించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డేన్న అన్నారు. రాష్ట్ర ఇంటర్ కమిషనర్ హైదరాబాద్ ఇంటర్ విద్య అధికారి శ్రీ ఒడ్డెన్న ను జిల్లా ప్రత్యేక అధికారిగా నియమించారు. కమీషనర్ ఆదేశం మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ ఇంటర్ విద్యా అధికారి శ్రీ రవికుమార్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఒడ్డెన్న మాట్లాడుతూ మే 20వ తేదీ వరకు జరగబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు 15 రోజుల ప్రత్యేక



ప్రణాళికను రూపొందించి, ఫెయిల్ అయిన ప్రతి విద్యార్థి పాస్ కావడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తూ వారు అందరూ 100% పాస్ అయ్యే విధంగా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యక్ష తరగతులు లేదా ఆన్ లైన్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఒక సబ్జెక్టు, రెండు సబ్జెక్టులు, మూడు సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితాలను రూపొందించి ప్రత్యేకంగా వారందరికీ సమాచారం అందజేసి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణపై సమీక్ష నిర్వహించి నివేదికలు అందజేయడం జరుగుతుందని ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రవికుమార్ మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సబ్జెక్టుల సంబంచిన అధ్యాపకులు కళాశాలకు హాజరై ఫెయిల్ అయిన విద్యార్థుల జాబితా సేకరించి వారందరికీ సమాచారం అందజేసి తరగతులకు హాజరయ్యేట్లు ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అలాగే ఇంటర్మీడియట్ అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిందని ప్రతి ప్రిన్సిపాల్ పదవ తరగతి పాసైన విద్యార్థుల జాబితాలను సేకరించి ప్రత్యక్షంగా విద్యార్థులను కలుస్తూ వారిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. ప్రతి అధ్యాపకుడు తన కళాశాల పరిధిలోని ప్రభుత్వ, పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలు సందర్శించి విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ సెల్ ఆర్గనైజర్ శ్రీ నరసయ్య, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్ కి బలమైన బాట బాలశక్తి

*** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ మే02( సమయం న్యూస్) : బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణ ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలలలో అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, బాలికలకు పోషకాహారం, కళ్లద్దాలు, అవసరమైన వైద్యసాయం అందించినట్లు పేర్కొన్నారు. బాలికల్లో ఆర్థిక, సాంఘిక అవగాహన, క్రమశిక్షణ పెంచేందుకు జిల్లాలోని ప్రముఖ బ్యాంకులకు, ప్రభుత్వ రంగ సంస్థలకు,




చారిత్రాత్మక ప్రదేశాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు. కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 02 సమయం న్యూస్: వేసవి తీవ్రత దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసిన, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్ళవలసి వస్తే తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాల కంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి, తెల్లటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం, సాయంత్రం వేళలలో ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న సమయాలలో పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, త్రాగునీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని, ప్రజలు అధిక ఉష్ణోగ్రత సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మందమర్రి, మే 02 సమయం న్యూస్: దేశంలో జనగణన, కులగణన చేయుటకు నిర్ణయించినందుకు గాను శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ లో బిజెపి, వివిధ సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, ఎస్సీ మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రొడ్డ మోహన్, నాయకులు రాంటెంకి దుర్గరాజు, కోలేటి శివ, కొంతం రాజు, ఎర్రోజు శ్రీనివాస్, పారిపల్లి శ్రీనివాస్, ఓం ప్రకాష్, రామ్మూర్తి, మొగిలి, అంజయ్య, రాజేంద్రప్రసాద్, చెలిమేటి చంద్రమౌళి, జువ్వాజి భాస్కర్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.




# గూగులోత్ సౌమ్యకు అభినందనలు

*** తెలంగాణకు గర్వ కారణం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి**

అంబర్ పేట, మే,2 (సమయం న్యూస్): ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ ( ఏ ఐ ఎఫ్ ఎఫ్ ) అవార్డ్స్ 2025 "ఉమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్" తెలంగాణ ఆడబిడ్డ ఫుట్ బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్య ను ఎంపిక చేయడం పట్ల తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సౌమ్య 2013 నుంచి ఆమె ఫుట్‌బాల్ సాధన చేస్తూ తెలంగాణ రాష్ట్ర అండర్ 14, 15, 16 జట్లకు సౌమ్య ప్రాతినిధ్యం వహించి, అంచెలంచెలుగా ఎదిగి జాతీయ జట్టులో స్థానం సంపాదించిండము నేపాల్‌లో జరిగిన అండర్ 14 ఫుట్‌బాల్ పోటీల్లో భారత జట్టు తరపున తొలిసారిగా ఆడిన సౌమ్య తరువాత చైనాలో అండర్ 16, మయన్మార్లో అండర్ 19 పోటీల్లో ప్రతినిధ్యం వహించి అనంతరం దక్షిణాఫ్రికాలో 2019లో జరిగిన అండర్ 17 పోటీల్లో భారత జట్టు కెప్టెన్‌గా వ్యవహరించింది.సౌమ్య అనంతరం ఫిఫా ర్యాంకింగ్ కోసం ఉజ్బెకిస్థాన్తో జరిగిన అంతర్జాతీయ మ్యాచ్లో, బ్రెజిల్‌లో జరిగిన నాలుగు దేశాల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు భారత్ మహిళా ఫుట్బాల్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించిందని వర్తమాన మహిళా ఫుట్ బాల్ క్రీడాకారిణి లలో సౌమ్యది అగ్రస్థానం అని ఆయన అన్నారు. బ్రెజిల్ లో ఫుట్ బాల్ ఆడిన మొట్టమొదటి భారత ఫుట్ బాల్ క్రీడాకారిణి గా పేరుందిన గుగులోతు సౌమ్యకు ఈ అవార్డు దక్కడం సముచితమని ఏఐఎఫ్ఎఫ్ అవార్డు పొందిన మొట్టమొదటి తెలంగాణ మహిళా ఫుట్ బాల్ క్రీడాకారిణి సౌమ్య కావడం అభినందనీయమని చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో మరింత మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఫుట్ బాల్ క్రీడా పునర్ వైభవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయండి

*** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాల్ పల్లి మే 02(సమయం న్యూస్) : ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుండి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎం పిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ



చేయడం జరుగుతుందని, ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు తక్ష ణమే నిర్మాణం చేపట్టేలా అవగహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ విచారణ ప్రత్యేక అధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# జైలుకెళ్ళిన బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

జిన్నారం మే 2,సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో గతంలో జరిగిన శివాలయం,మదర్సాలపై దాడి జరిగిన విషయం తెలిసిందే.ఈ కేసులో అరెస్ట్ అయినా జిన్నారం, జంగంపేట గ్రామాల బాధిత కుటుంబాలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్సీ అంజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలుకు వెళ్లిన బాధితులకు అండగా ఉంటామని, వారికి కావలసిన సహాయ సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని ఆయన తెలిపారు.అరెస్ట్ అయిన వారిని త్వరలోనే విడుదల చేయిస్తామని, కుటుంబ సభ్యులు ఎవరు ఆందోళన చెందకూడదని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి , మండల హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ సమితి సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబాలకు భద్రత చెక్ లను అందజేసిన సిపి

హన్మకొండ మే 02(సమయం న్యూస్) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ పలు కారణాలతో గత సంవత్సరం మరణించిన, కానిస్టేబుల్ నర్సింహా స్వామి కుటుంబానికి 7లక్షల 36వేల, 830రూపాయలు, మరో కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి 5లక్షల 87వేల భద్రత విభాగం మంజూరు చేసిన చెక్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా చెక్కును మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించి పోలీస్ సిబ్బంది కుటుంబ స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమం అదనపు డీసీపీ రవి, ఎ. ఓ రామకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ రామాదేవి పాల్గొన్నారు.

# సంజు శాంసన్ విషయంలో వ్యాఖ్యలు..
## శ్రీశాంత్‌పై చర్యలు



టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్‌పై కేరళ క్రికెట్ అసోసియేషన్ చర్యలు తీసుకుంది. అతడిపై మూడేళ్లపాటు సస్పెన్షన్ విధించింది. కేరళ క్రికెట్ లీగ్‌లోని కొల్లం ఏరీస్ ఫ్రాంఛైజీకి శ్రీశాంత్ సహ యజమాని. విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టు నుంచి సంజు శాంసన్‌ను తప్పించారని కేసీఏపై శ్రీశాంత్ ఆరోపణలు చేశాడు. ఏప్రిల్ 30న సమావేశమైన కేసీఏ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఓ మలయాళ టీవీ ఛానెల్‌లో జరిగిన చర్చ సందర్భంగా సంజు శాంసన్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాకపోవడానికి ఓ రకంగా కేసీఏ కారణమని శ్రీశాంత్ ఆరోపించాడు. విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొన్న కేరళ జట్టులో సంజుకు చోటు కల్పించకపోవడంతోనే ఇలా జరిగిందని అతడు విశ్లేషించాడు. అయితే టీవీ చర్చలో సంజుకు, శ్రీశాంత్ మద్దతుగా నిలిచినందుకు నోటీసు ఇవ్వలేదని, కేసీఏ గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా మాట్లాడినందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కేరళ క్రికెట్ అసోసియేషన్ వివరించింది. అలాగే.. సంజు ఎంపికకు సంబంధించి నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు అతడి తండ్రి శాంసన్ విశ్వనాథ్‌తో సహా మరో ఇద్దరిపై నష్టపరిహారం దావా వేయాలని సమావేశంలో కేరళ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు నిర్ణయించారని సమాచారం. గతంలోనూ శ్రీశాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి... కొల్లం ఏరీస్, అలప్పుళ టీమ్ లీడ్, అలప్పుళ రిప్పల్స్ ఫ్రాంఛైజీలకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. అయితే.. వాటికి ఫ్రాంఛైజీలు ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా ఉన్నందున, వాటి మీద ఏ విధమైన చర్యలు ఉండవని కేసీఏ తెలిపింది. కానీ జట్టు నిర్వహణకు సభ్యులను నియమించేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



## అందుకే అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించా: విరాట్ కోహ్లీ

2024 టీ20 ప్రపంచ కప్ సాధించిన తర్వాత విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాన్ని కోహ్లీ తాజాగా వెల్లడించాడు. కొత్త ప్లేయర్లు జట్టులోకి వచ్చి టీ20 ప్రపంచ కప్ కోసం సన్నద్ధం కావడానికి రెండేళ్లు పడుతుందని, అందుకే 2024 ఫైనల్ ముగిసిన వెంటనే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికానని తెలిపాడు. 'ఏదో విధంగా పరిస్థితులు నాకు అనుకూలంగా మారాయని అనుకోను. అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకాలనే నిర్ణయం పూర్తిగా కొత్త ఆటగాళ్లను దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదే. కొత్త ప్లేయర్లు జట్టులోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. వారు ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఆడి ఆటపై పట్టు సాధించాలి. ఒత్తిడిని ఎలా డీల్ చేయాలో తెలుసుకోవాలి. ప్రపంచ కప్ సమీపించేకల్లా వీలైనన్ని ఎక్కువ మ్యాచ్‌లు ఆడి తాము రెడీగా ఉన్నామని ఫీల్ అవ్వాలి. ఇదంతా జరగడానికి రెండేళ్ల సమయం పడుతుంది.

### నాకూ అలా చూడడమే ఇష్టం:
## 'బాహుబలి', 'పుష్ప'పై నాగార్జున కామెంట్స్

ముంబయి: 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)'లో టాలీవుడ్ ప్రముఖ నటుడు నాగార్జున శుక్రవారం పాల్గొన్నారు. ఆ సమ్మిట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ స్టాల్'ను ఆవిష్కరించారు. అనంతరం.. కార్తి, ఖుష్బూ, అనుపమ్‌ఖేర్‌తో కలిసి 'పాన్ ఇండియా సినిమా'పై నాగార్జున మాట్లాడారు. ''పుష్ప' సిరీస్ సినిమాలు తెలుగు కంటే వేరే భాషల్లో ఎక్కువ వసూలు చేశాయి. 100లో 90మంది తమ ఒత్తిడి పోగొట్టుకునేందుకు తెరపై జరిగే మ్యాజిక్ (సినిమాలు) చూసేందుకు ఇష్టపడుతుంటారు. నేటితరం ప్రేక్షకులు హీరోలను.. పుష్పరాజ్, రాకీ (కేజీయఫ్), బాహుబలిలాంటి లార్జర్ దేన్ లైఫ్ రోల్స్‌లో చూడాలనుకుంటున్నారు. నేనూ అదే ఇష్టపడతా. కేవలం హీరోల ఎలివేషనే కాదు బలమైన కథలతోనే ఆయా చిత్రాలు విజయాలు సాధించాయి. రాజమౌళి 'బాహుబలి'ని తెలుగులోనే తెరకెక్కించినా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్ దాన్ని ఆదరించారు'' అని పేర్కొన్నారు. ఆమిర్‌ఖాన్, కరీనా కపూర్, విజయ్ దేవరకొండ తదితరులు ఆ వేడుకకు నేడు హాజరయ్యారు. గురువారం ప్రారంభమైన సమ్మిట్.. ఆదివారం వరకు కొనసాగనుంది.



## ఫస్ట్ డే బిగ్గెస్ట్ ఓపెనింగ్

నేచురల్‌స్టార్‌నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ 3'. మే 1న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అదరగొడుతోంది. తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.43 కోట్ల గ్రాస్‌కలెక్షన్లు సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. నాని కెరీర్‌లో ఇవే ఫస్ట్ డే బిగ్గెస్ట్ ఓపెనింగ్ అని తెలిపారు. మరోవైపు దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ ఈ చిత్రం సత్తా చాటుతోంది. ప్రీ బుకింగ్స్‌లోనే హవా చూపించిన ఈ సినిమా విడుదల తర్వాత కూడా అదే జోష్ కొనసాగుతోంది. ఓవర్సీస్‌లో తొలిరోజే వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరింది. ఈ వారాంతంలోనే 2 మిలియన్ డాలర్లు వసూలు చేసే చాన్స్ ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా.. ఈ మూవీని వాల్ పోస్టర్ సినిమా పతాకంపై హీరో నానినే నిర్మించాడు. శ్రీనిధి శెట్టి, రావు రమేశ్, సముద్రఖని, సూర్య శ్రీనివాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.





# సినిమా

### దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్
## ఉత్తమ చిత్రం 'క'

టాలీవుడ్ యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన 'క' సినిమాకు అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీ వేదికగా జరిగిన 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ చిత్రంగా అవార్డు సొంతం చేసుకుంది. ఒక తెలుగు మూవీకి ఈ పురస్కారం రావడంతో అభిమానులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు చెబుతూ పోస్టులు పెడుతున్నారు. కొత్త దర్శకులు సుజిత్, సందీప్ సంయుక్తంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటించారు. గతేడాది విడుదలైన ఈ మూవీ పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. పీరియాడికల్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రంగా 'క' ప్రేక్షకులను అలరించింది. కిరణ్ అబ్బవరం కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి మంచి వసూళ్లు రాబట్టింది. పార్ట్ 1 విజయం సాధించడంతో పార్ట్ 2ను మరింత ఉత్కంఠగా తెరకెక్కిస్తామని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. మరోవైపు ఇప్పటికే 'క' చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. డాల్బీ విజన్ 4కే, అట్మాస్ టెక్నాలజీ నుంచి ఓటీటీలోకి వచ్చిన ఫస్ట్ తెలుగు సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది.



## కాంక్రీట్ జంగిల్‌లో రాధ

అందం, అభినయంతో కట్టిపడేసిన హీరోయిన్లలో యంగ్‌బ్యూటీ నభా నటేష్ ఒకరు. ఇస్మార్ట్ శంకర్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరమయ్యింది. యాక్సిడెంట్ కారణంగా ఇండస్ట్రీలో సైలెంట్ అయినట్లు చెప్పుకొచ్చింది. ఇక ఇప్పుడిప్పుడే చిత్రపరిశ్రమలోకి రీఎంట్రీ ఇచ్చిన ఈ భామ వరుస సినిమాలతో అలరిస్తోంది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంది. ప్రస్తుతం ఈముద్దుగుమ్మ చేతిలో రెండు సినిమాలు ఉన్నట్లు సమాచారం. నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు మూవీలో నటిస్తుంది నభా. ఇందులో వారియర్ ప్రిన్సెస్ పాత్రలో కనిపించనుంది. అలాగే పెదకాపు ఫేమ్ విరాట్ కర్ణ హీరోగా నటిస్తున్న నాగబంధంలోనూ నటిస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన అందచందాలతో మెస్మరైజ్ చేస్తుంది నభా. తాజాగా ఈబ్యూటీ షేర్ చేసిన ట్రెడిషనల్ ఫొటోషూట్ కట్టిపడేస్తుంది. లంగావోణిలో అచ్చం యువరాణిలా ముస్తాబై మరింత అందంగా కనిపిస్తుంది. ఈ పిక్స్‌కు 'కాంక్రీట్ జంగిల్‌లో రాధ' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



### సురేశ్ ప్రొడక్షన్స్‌కు
## సుప్రీంలో చుక్కెదురు

- ప్రభుత్వ షోకాజ్‌పై జోక్యం చేసుకోలేమని వెల్లడి
- విచారణ కోసం స్థానిక కోర్టును ఆశ్రయించాలని సూచన



**ఢిల్లీ:** వైజాగ్ లోని రామానాయుడు స్టూడియో భూముల కేసులో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. గతంలో ఫిల్మ్‌సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు వాడుకోవచ్చని జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతించింది. ఈక్రమంలో గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రస్తుత ప్రభుత్వం సురేశ్ ప్రొడక్షన్స్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చింది. దీన్ని సురేష్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఇవాళ విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం.. పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఇంటీరియమ్ రిలీఫ్ కుదరదని తేల్చింది. ఈ వ్యవహారంపై స్థానిక కోర్టును ఆశ్రయించాలని సూచించింది.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.